శ్రీ రామ చంద్ర మిషన్®
సభ్యులకు మాత్రమే

మార్చి 2013 సంపుటి 6, సంచిక 2

ECHOES
INDIA

# మాస్టర్ గారిపై రిపోర్ట్



## జనవరి 2013

మాస్టర్ గారు, గాయత్రిలోనే నివాసం ఉంటూ, తమ సాధారణ దినచర్య పాటిస్తూ ఉన్నారు. దాదాపు అన్ని రోజులూ అక్కడ, సాయంత్రపు సత్సంగ్ జరిగేది. కొన్ని సార్లు, మాస్టర్ సత్సంగ్ నిర్వహించేవారు; కొన్ని సార్లు, ప్రిఫెక్ట్ ద్వారా సత్సంగ్ నిర్వహింపజేసే వారు.

జనవరి నాలుగోతేదీ నాడు, మాస్టర్ రాత్రి పదకొండున్నరవరకూ సాగిన ఒక చలనచిత్రాన్ని చూసారు; ఆయన, నిద్రపోయే తీరులో లేరు. తరువాత అందరికీ తెలిసినదేమిటంటే, ఆయన, వారి మనుమరాలు మాధురి ఇంగ్లండ్ చేరుకోవడం కోసం వేచి ఉన్నారు. ఆమెతో రాత్రి పన్నెండున్నరకు మాట్లాడిన తరువాత, ఆయన నిద్ర పోయారు.

మాస్టర్, మళ్ళీ తమ ఇ –మెయిల్స్ చూసుకోవడం ప్రారంభించారు. దాదాపు రెండు గంటలపాటు, తమకు వచ్చిన మెయిల్స్ పైన ఆయన పని చేసిన రోజులు కూడా ఉన్నాయి. ఆయన, 'కారడవిలో అరవై సంవత్సరాలు' అన్న మూడు భాగాల బి.బి.సి వార్తాచిత్రాన్ని చూసి చాలా ఆనందించారు. ఒక రోజుమధ్యాహ్నం, భోజన సమయంలో, ఆయన, స్త్రీ పురుషులు కలసి ఉండడం గురించి, – వివాహం చేసుకోకుండా కలసి ఉంటూ, పిల్లలు పుట్టిన తరువాత కూడా, ఒకరికి ఒకరు కట్టుబడి ఉండలేకపోవడం గురించి మాట్లాడారు. ఆయన ఇలా కలసి ఉండడాన్ని, పండును, కొనడానికి ముందే తినడంగా పోల్చారు. ఈ పద్ధతి, మన దేశంలో కూడా పరిపాటి అవుతున్నదని చెప్తూ, ఇలా కలసి ఉండడం గురించి మాట్లాడారు.

బుధవారం, జనవరి తొమ్మిదో తేదీనాడు, మాస్టర్ ఆశ్రమానికి వెళ్ళి, తొమ్మిది గంటల సత్సంగ్‌తోబాటు, కొన్ని వివాహాలు జరపాలన్న ప్రణాళిక ఉండింది. కానీ వారి ఆరోగ్యం అంతగా బాగుండకపోవడం వల్ల, సో॥ కమలేష్, సత్సంగ్ నిర్వహించి, వివాహాలు సంపన్నం చేసారు.

మాస్టర్ ఈ మధ్య "చాణక్య" టి.వి. సీరియల్ చూస్తూ, చాణక్యుని గురించి తనకంతగా తెలియదనీ, అతను రాజకీయాలలో నేర్పరి అయినప్పటికీ, అతని పనులు ప్రతీకార పూర్వకంగా ఉన్నట్లు ఉన్నాయని అన్నారు.

## 14 జనవరి, 2013 – పొంగల్

మాస్టర్ ఉదయాన్నే, త్వరగా తయారై, గాయత్రి బైట కూర్చుని ఉన్నప్పుడు, చలిగా ఉన్న వాతావరణాన్నీ, పొగమంచునూ చూసి, ఇది చెన్నైలో శీతాకాలం ముగిసే సమయం అని అన్నారు. ఆయన ఆశ్రమానికి వెళ్ళి, అక్కడ, క్రొత్తగా ఏర్పరచిన ఆడియో – వీడియో, ఇంకా కంప్యూటర్ (ఐ.టి) సదుపాయాలను, ముందు సమాచారం ఇవ్వకుండా, సందర్శించి ఆశ్చర్య పరచారు. అక్కడ, ఆయన ఒక ప్రసంగాన్ని రికార్డ్ చేసారు; ఆ ప్రసంగం, మెడిటేషన్ హాల్‌లో, సత్సంగ్ తరువాత వినిపించబడింది.

మాస్టర్, ఒక గంటా పది నిముషాలు సాగిన సత్సంగ్ నిర్వహించారు. అద్భుతంగా ఉండిన ఆ సత్సంగ్ తరువాత ఆయనలో ఒక క్రొత్త మెరుపు కనపడింది. ఆ తరువాత ఆయన, కాటేజ్‌లో జరుగుతున్న నవీకరణ పనులు తనిఖీ చేయడానికి వెళ్ళారు. మధ్యాహ్న భోజనం తరువాత, అయన తిరిగి గాయత్రికి వెళ్ళి పోయారు.

ఈ రోజు, వారి నివాసమైన "గాయత్రి" కి కూడా యాభై ఏళ్ళు నిండాయి. సాయంత్రం అక్కడ, గణేష్ కుమరేష్‌ల కచేరీ జరిగింది. మాస్టర్ అన్ని పాటలనూ విని ఆనందించి, అది ఒక మరువలేని కార్యక్రమమని అన్నారు. ఆయన అందరికీ అతిథి సత్కారాలు చేస్తూ, అందరిని విందు తీసుకొమ్మని అభ్యర్థించి, అందరూ తమ భోజనం ముగించేవరకూ వేచి ఉన్నారు.






©Shri Ram Chandra Mission


Shri Ram Chandra Mission

మాస్టర్, దాదాపు పూర్తిగా ఇస్తాంబుల్‌లో చిత్రీకరింపబడ్డ ఒక చలన చిత్రాన్ని చూస్తున్న సమయంలో, అయన ఆ నగరంపై పనిచేయడం అనుభూతిలోకి వచ్చింది. ఆ తరువాతి రోజు, ఇస్తాంబుల్ నుండి ఒక కుటుంబం వచ్చి, టర్కీలో జరుతున్న మిషన్ అభివృద్ధి విశేషాలను గురించి, మాస్టర్‌తో మాట్లాడారు. వాళ్ళు తెచ్చిన ఫోటోలను మాస్టర్ జాగ్రత్తగా చూస్తూ, ముందు రోజు చూసిన సినిమాలోని దృశ్యాలతో సరిపోల్చారు.

తిరుచిరాపల్లి (తిరుచ్చి) ప్రయాణానికి కొన్ని రోజుల ముందు, విశ్రాంతి తీసుకోవడం కోసం, గాయత్రికి ఎవరినీ రావద్దని కోరారు. దాదాపు రెండు వందల మంది యూరోపియన్ అభ్యాసీలు, "మీటింగ్ ది మాస్టర్" అన్న సెమినార్ కో సంమణపాక్కము వస్తున్న కారణంగా వారు తిరుచ్చి వెళ్ళడం వాయిదా పడింది. ఆయన ఆదివారం నాడు, ఆశ్రమానికి వెళ్ళి, సత్సంగ్ నిర్వహించారు. మళ్ళీ సోమవారం నాడు ఆశ్రమానికి వెళ్ళి సెమినార్‌ను ప్రారంభించారు. మంగళవారం ఉదయాన, వారు తిరుచ్చికి, విమానంలో బయలుదేరారు.

## తిరుచ్చిలో

మాస్టర్ రాక గురించి తెలిసినప్పటి నుండీ తిరుచ్చి ఆశ్రమంలో ఆనందోత్సాహాలు వెల్లి విరిసాయి. జనవరి21 నుండి 25 వరకూ అక్కడ ప్రిఫెక్ట్‌ల కోసం ఒక సెమినార్ జరుగుతూ ఉండింది. దేశ విదేశాలనుండి వచ్చి, సెమినార్‌లో పాల్గొంటున్న ఎనభై మందికీ, అక్కడి చిన్న ఆశ్రమ ప్రాంగణం స్వాగతం పలికింది. మాస్టర్ 22 వ తేదీనాడు అక్కడికి చేరి, 23వ తేదీ నాడు సత్సంగ్ నిర్వహించారు. ఆయన ప్రిఫెక్ట్‌ల పని గురించీ, సిట్టింగ్‌లు ఎలా ఇవ్వాలన్న అంశాలపై ప్రసంగించారు. 26వ తేదీనాడు, సత్సంగ్ తరువాత, ఆయన సోదరభావము, సామరస్యతతో జీవించడం, ధ్యానానికి సమయం ఇవ్వడానికి ఉన్న అవసరం గురించి మాట్లాడారు. 27 వ తేదీ నాడు, దాదాపు 1500ల మంది, మాస్టర్ నిర్వహించిన సత్సంగ్‌లో హాజరైయ్యారు.

## తంజావూరులో ఒక ప్రత్యేక దినం

తంజావూరు సెంటర్ అభ్యాసీలు, 38.87 ఎకరాల భూమిని సంపాదించి, అందులో 12.57 ఎకరాలను మిషన్ పేరిట రిజిస్టర్ చేసారు; మిగతా భూమిని, అభ్యాసీల కోసం ఇళ్ళ స్థలాలుగా చేసారు. తాత్కాలికంగా మెడిటేషన్ హాల్, మాస్టర్‌గారికోసం ఒక కాటేజ్, కిచెన్, ఒక చిన్న డార్మిటరీ, టాయిలెట్లు, స్నానాల గదులు నిర్మించారు. మాస్టర్‌కి, ఈ సెంటర్‌ను దర్శించాలని ఎప్పటినుంచో ఉన్నప్పటికీ, వారి ప్రయాణాలపై ఉన్న పరిమితులు, ఆనారోగ్య పరిస్థితుల వల్ల రాలేక పోయారు.


©Shri Ram Chandra Mission

30వ తేదీనాటి ప్రొద్దున, దాదాపు 8:20 గంటలకు, మాస్టర్ తిరుచ్చి నుండి బయలుదేరి తంజావూర్ చేరారు. ఆయన ఎంతో ఉల్లాసంగా, సంతోషంగా ఉన్నారు. ఆశ్రమం లోపల అడుగు పెట్టినప్పటినుండి, తమ చిన్ననాటి సంఘటనలను, వారి ముత్తాతల కుటుంబాలలో జరిగిన విషయాలను గుర్తు చేసుకొంటూ ఉన్నారు. బ్రేక్‌ఫాస్ట్ తరువాత, మెడిటేషన్ హాల్‌కి నడచి వెళ్ళి, 50 నిమిషాలపాటు సత్సంగ్ నిర్వహించారు. సో॥ లింగుస్వామి (పేరు పొందిన చిత్ర దర్శకుడు), తమిళంలో మాట్లాడుతూ, సహజమార్గం, చాలా ఒత్తిడి ఉండే చలన చిత్ర రంగంలో, జీవితాన్ని సమతుల్యంగా గడిపేందుకు తనకెలా సహాయపడిందో చెప్పారు.



తరువాత మాస్టర్ తమిళంలో మాట్లాడారు. తన అనారోగ్యం, ప్రతిరోజూ బాబూజీ గారు ఇస్తున్న సందేశాలను అందుకొనేట్లుగా ఆశీర్వదించిందనీ







(వ్హిస్పర్స్ ఫ్రం బ్రైటర్ వర్ల్డ్), ఈ సందేశాలను చదువుతున్న వారందరూ ఎంతో లాభం పొందుతున్నారని అన్నారు.

సత్సంగ్, ఆ తరువాత తమ ప్రసంగం ముగించిన తరువాత, మెడిటేషన్ హాల్ నుండి కాటేజ్ వరకూ నడచి వెళ్ళి, మాస్టర్ అందరినీ ఆనందాశ్చర్యాలలో ముంచారు. విశ్రాంతి తీసుకోకుండా కాటేజ్ బైట కూర్చుని దాదాపు గంటన్నరసేపు అభ్యాసీలతో సంభాషించారు. మునపటి రోజుల్లోలాగా అభ్యాసీల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఒక చిన్న అమ్మాయి పాడిన పాటలు విన్నారు. కొందరు అభ్యాసీలు ఇచ్చిన కానుకలను స్వీకరించారు. ఇలా చాలాసేపు గడిచాక, చివరకు అభ్యాసీలు మాస్టర్‌గారిని వెళ్ళి విశ్రాంతి తీసుకొమ్మని అభ్యర్థించవలసి వచ్చింది!

మాస్టర్ అక్కడి భూముల రేఖాచిత్రాలను పరిశీలించి, మెడిటేషన్ హాల్ కోసం ఒక స్థలాన్ని నిర్ధారించారు. భోజనం తరువాత కొంతమంది వాలంటీర్లను కలిసారు; తిరుచ్చికి, మధ్యాహ్నం 2:30 ప్రాంతంలో బయలుదేరడానికి ముందు, ఆశ్రమ భూమినంతా తిరిగి చూసారు. మాస్టర్ అక్కడికి వచ్చి వెళ్ళిన తరువాత, అభ్యాసీలందరూ ఎంతో ఆనందంతో ఉన్నారు.

### శనివారం, ఫిబ్రవరి 2, 2013, తిరుచ్చి

లాలాజి మహారాజ్ 140వ జన్మ దినోత్సవం సందర్భంగా సత్సంగ్ నిర్వహించడానికి మాస్టర్ ఆశ్రమానికి వచ్చారు. ఆశ్రమం ముఖ్యద్వారం నుండి మెడిటేషన్ హాల్ వరకు ఉన్న వారిని పలకరిస్తూ వచ్చి సత్సంగ్ నిర్వహించారు. వెయ్యి మంది కంటే పైగా అభ్యాసీలు హాజరైయ్యారు.



తరువాత, రెండు వివాహాలు జరిగాయి. సో॥ పి.ఆర్. కృష్ణ, ఒక క్రొత్త వ్హిస్పర్ సందేశాన్ని ఇంగ్లీష్‌లో చదివారు. ఆ తరువాత అది రష్యన్, ఫ్రెంచ్ భాషల్లో చదవబడింది. ఆ సందేశం వచ్చిన భాషను గురించి మాట్లాడుతూ, ఆ సందేశసారానికి అనుగుణంగా హృదయ అనుస్పందన ఉన్న వారు ఎవరైనా ఈ సందేశాలను అందుకోవచ్చు; ఆ సందేశం, హృదయం మాట్లాడే భాషలో ఉంటుంది, అని మాస్టర్ అన్నారు. ఈ సందేశం, మనం ఇలా జరుపుకొనే మాస్టర్ల జన్మ దినోత్సవాల ప్రాధాన్యతను, ఇంకా, అభ్యాసీలపై ఉండే ప్రభావాన్ని గురించి తెలియజేసింది.

"రియాలిటీ అట్ డాన్" ఆడియో డిస్క్ ఆవిష్కరణ తరువాత, మాస్టర్ జానకి ఫార్మ్‌కు తిరిగి వెళ్ళి పోయారు.

కాటేజ్‌కి చేరిన తరువాత, మాస్టర్, సత్సంగ్ గురించి మాట్లాడుతూ, "ఈ రోజు సత్సంగ్ చాలా ప్రత్యేకమైనది' అన్నారు. అలా చెప్పినప్పుడు ఆయనలో మెరుపు అందరికీ కనపడింది.

ఆ సాయంత్రం, సో॥ కమలేష్, విదేశీ అభ్యాసీలందరినీ, సో॥ శశాంక్ వేణుగాన కచేరీకి, ఆ తరువాత రాత్రి భోజనం కోసం జానకి ఫార్మ్‌కు ఆహ్వానించారు. దాదాపు వందమందికి పైగా అభ్యాసీలు హాజరైయ్యారు. మాస్టర్ కాస్త అలసినట్లు ఉండడం వల్ల, తమ పడక గదిలోనే ఉండి, తొంభై నిముషాలపాటు మైమరపింపజేసిన వేణుగానాన్ని విన్నారు. కచేరీ తరువాత ఆయన సంగీత కారులతో కలిసి కాసేపు మాట్లాడారు.

3వ తేదీ, ఆదివారం నాడు, మాస్టర్ కొంచెంసేపు సాగిన సత్సంగ్ నిర్వహించారు. కాస్త అలసి ఉండడం వల్ల, తాను మాట్లాడలేనని అన్నారు. అయినప్పటికీ, మణపాక్కము నుండి యూరోపియన్ అభ్యాసీలు ఒక్క రోజు కోసమే వచ్చారని తెలిసి, వారందరినీ తమ జానకి ఫార్మ్‌కి మధ్యాహ్న భోజనానికి ఆహ్వానించడంతో, అందరూ కన్నీళ్ళతో విచలితులైపోయారు. ఎప్పటిలాగానే, మాస్టర్ వాళ్ళు సరైన సమయంలో బయలుదేరి వెళ్ళేట్టు చూసారు.

వారికి కాస్త నలతగా ఉండడంవల్ల, సాయంత్రం ఆయనకు ట్రీట్‌మెంట్ ఇచ్చారు. మాస్టర్ మళ్ళీ, బాధలు, కష్టాల గురించి మాట్లాడుతూ, వాటిని చిరునవ్వుతో స్వీకరించాలని అన్నారు. ఆయన నవ్వుతూ అలా అన్నా, చాలా బాధ, నొప్పితో ఉన్నారు.

ఆ వారాంతానికి, తిరుచ్చి ఆశ్రమం ఖాళీగా అయిపోయింది. వచ్చిన దాదాపు నలభై మంది రష్యన్ అభ్యాసీలను, మాస్టర్ తమ కాటేజ్‌కి పిలిచి, సిట్టింగ్ ఇచ్చి, వారితో కొంత సమయం గడిపారు.

మాస్టర్ ఎండలో కూర్చుని ఉన్నప్పుడు, చైనా, టర్కీ దేశాలకు చెందిన



కొంతమంది అభ్యాసీలు ఆయన చుట్టూ చేరి, కూర్చున్నారు. ఎండ బాగా ఎక్కువ అయినప్పుడు, మాస్టర్, వరండా లోని ఊయలలో వెళ్ళి కూర్చున్నారు. చాలా సేపు సిట్టింగ్‌లు ఇస్తూ, మాట్లాడుతూ అలా కూర్చునే ఉండడం వల్ల, ఆయన కాస్త అలసినట్లుగా కనిపించారు. వారి డాక్టర్, వారిని విశ్రాంతి తీసుకొమ్మని అభ్యర్థిస్తూనే ఉన్నారు. ఆ సమయంలో మాస్టర్ బాబూజీ గారి గురించి మాట్లాడడం మొదలు పెట్టగానే, ఆయనలో ఒక క్రొత్త శక్తి రావడం, అందరికీ కనిపించింది. మాస్టర్ చెప్తున్నది వింటూ, ఆయనచుట్టూ ఉన్నవారందరూ ఎంతో ఆనందం అనుభవించారు. మాస్టర్ చెప్పిన కొన్ని విషయాలు: "భగవంతుడు, మనకు ఒక విలువైన కానుకతో బాటు, కొన్ని కష్టాలు కూడా ఇస్తారు. ఆ కానుక ను వినియోగిస్తూ, కష్టాలను అధిగమించడం మన పని." "ముందుగానే ఆలోచించకపోవడం అన్నది ప్రగతి చెందిన మనస్సు లక్షణం. అలాంటి మనస్సు, ఖచ్చితమైన ప్రస్తుత క్షణంలోనే పనిచేస్తుంది. విద్యాబుద్ధులే ప్రాధాన్యంగా ఉండేవారు మాత్రమే విషయాలను గురించి ముందే ఆలోచిస్తారు, ప్రణాళికలు తయారు చేస్తారు."

సాయంత్రం సమయానికి మాస్టర్ బాగా అలసిపోయి బాధతో ఉండడం వల్ల వారు వైద్యోపచారం తీసుకోవాల్సి వచ్చింది. రాత్రి భోజనం తరువాత, వెనక్కి తిరిగి వెళ్తున్న యూరోపియన్ అభ్యాసీలను కలవడానికి ఆయన సమ్మతించారు. మాస్టర్‌ను కలిసి వారి సమక్షంలో ఉన్నప్పుడు, వారిలో కంట తడిలేని వారు లేరు. ఒక వయసు పైబడిన అభ్యాసి, తన మనుమరాలు మాస్టర్ గారికి శుభకాంక్షలు తెలపమని చెప్పిందని అన్నప్పుడు, మాస్టర్ ఒక కానుకను ఆమె మనుమరాలి కోసం ఆమెకు ఇచ్చారు. ఆమె, వారి ప్రేమకు, భావోద్విగ్నురాలై, కన్నీళ్ళతో వెళ్ళింది; దాదాపు అందరూ అదే స్థితిలో వెళ్ళారు. మాస్టర్ చూపిన ప్రేమ, దయార్ద్రత, మృదుత్వం మనమందరం అనుసరించి అలవరచుకోవలసినది.

ఆరోగ్యం బాగులేకపోవడం వల్ల, ఒక రోజు ముందుగానే చెన్నై తిరిగి వెళ్ళడానికి మాస్టర్ నిశ్చయించారు. మంగళవారం ఉదయం పదకొండు గంటలకు, రోడ్డు ప్రయాణం చేస్తూ, మార్గమధ్యంలో విల్లుపురం వద్ద మాస్టర్ ఆగారు.

విల్లుపురం అభ్యాసీలు, ముందుగానే మాస్టర్ గారి రాక గురించితెలిసి ఉండడం వల్ల, వారి ఆహ్వానం కోసం తగిన తయారీతో ఉన్నారు. మాస్టర్ పన్నెండున్నరకు అక్కడికి చేరారు. మాస్టర్ ముప్పై నిముషాలపాటు సత్సంగ్ నిర్వహించి, అక్కడి అభ్యాసీలతో సంభాషించి, ఆ తరువాత భోజనం చేసారు. ఆ ఆశ్రమానికి, ఆయన "తపోనిధి" అని నామకరణం చేసారు. మధ్యాహ్నం మూడు గంటలకు, ఆయన చెన్నైకి బయలుదేరారు.

మాస్టర్ చెన్నై చేరిన వెంటనే, నేరుగా వెళ్ళి, తమ వైద్య పరీక్షలు చేయించుకొని, ప్రయాణ బడలికవల్ల త్వరగా విశ్రమించారు.

ఒక నాటి మధ్యాహ్నం, గాయత్రి వద్ద, మాస్టర్ యూరోప్ నుండి వచ్చిన యువ అభ్యాసీలతో మాట్లాడుతూ, వాళ్ళందరికీ ఒక్కొక్క ఆపిల్ పండు ఇచ్చి, బాబూజీ ఒక సారి తనను కొన్ని రోజులు ఉపవాసం ఉండమని చెప్పి, తనకు ఒక ఆపిల్ ఇచ్చారని అన్నారు. మాస్టర్ ఒక చాకు కోసం వెదుకుతూ ఉండటం చూసి, కత్తి ఎందుకు కావాలని బాబూజీ అడిగారు. మాస్టర్ ఆ పండును ముక్కలు చేసి అందరితోనూ పంచుకోవడానికి అని అన్నారు. అప్పుడు బాబూజీ మాస్టర్‌తో, "అందరికీ ఎల ఇవ్వాలో నాకు తెలుసు. ఈ పండు నీవు తినాలని నీకు ఇచ్చాను" అన్నారు. ఇలా చెప్తూ, మాస్టర్ అందరికీ తెలిపిన విషయం, తానిచ్చిన ఆపిల్ పండు, ఇంకొకరితో పంచుకోవడానికి కాదనీ, ఎవరికిచ్చినది వాళ్ళే తినాలనీ సూచించారు.

## రష్యన్, సౌత్ అమెరికన్ అభ్యాసీల సెమినార్

రష్యన్ భాష మాట్లాడే అభ్యాసులు ఇండియాకు రావడం వరుసగా ఇది మూడవ సంవత్సరం. రష్యా నుండి ఏడువందల యాభై మంది, దక్షిణ అమెరికా నుండి నూట యాభై మంది అభ్యాసీలు మణపాక్కము



సమావేశమయ్యారు. ఫిబ్రవరి తొమ్మిదవ తేదీ, సెమినార్ మొదటి రోజున, మాస్టర్ కాటేజ్ మరమ్మత్తులు తనిఖీ చేయడానికి వెళ్ళి, అక్కడి దుమ్ము కారణంగా కష్టపడ్డారు. దానివల్ల, ఆయన అందరినీ మెడిటేషన్ హాల్ నుండి డార్మ్ 'ఎ' కి రమ్మని పిలచి అక్కడ ఒక చిన్న సత్సంగ్ నిర్వహించారు. ఆ తరువాత, ఆయన వెంటనే గాయత్రికి వెళ్ళిపోయారు.

సెమినార్‌లో ఇవ్వబడిన చర్చాంశం, 'ప్రేమ మరియు శరణాగతి'. అనేక కార్యక్రమాల్లో అందరూ కలసికట్టుగా పాల్గొన్నప్పటికీ, ప్రతి ఒక్కరిలోనూ, వారి వారి స్థాయిలో సూక్ష్మమైన శుద్ధీకరణ కార్యం జరుగుతూ ఉన్నట్లు అనిపించింది. మాస్టర్ గారి ప్రేమ, ఆశ్రమమంతా కప్పివేసినట్లు అనిపించింది. మాస్టర్ గారు చూస్తున్న దృక్పథం ఏమిటి అన్న విషయంమీద, ఆ దృక్పథానికి అనుగుణంగా తమ జీవితాలను ఎలా మలచుకోవాలి అన్న విషయంమీద అంతఃశోధన చేసుకోవాలని అభ్యాసీలందరికీ చెప్పబడింది.

సోదరులు కమలేష్ పటేల్, ఎ.పి. దురై, సి, రాజగోపాలన్, పి.ఆర్.కృష్ణ, బిల్ వేయ్‌కాట్, సమీర్ సింగ్, ఎన్. ఎస్ నాగరాజులు స్ఫూర్తికరంగా ఇచ్చిన ప్రసంగాలద్వారా సెమినార్‌లో అనేక విషయాల అవగాహన పొందారు. ఈ ప్రసంగాలు, ప్రేమ మరియు శరణాగతి, దివ్యత్వపు సిద్ధాంత సూత్రాలు, సేవయే జీవితము, సహజ మార్గపు సూత్రాంశం, నా

జీవితంలో సహజ మార్గ పాత్ర అన్న విషయాలపై ఇవ్వబడ్డాయి. ప్రతి మధ్యాహ్నమూ, సమన్వయ కర్తలు అభ్యాసీల సమూహాలలో, తాము ప్రసంగాలలో విన్న విషయాలను ఒకరితో ఒకరు పంచుకొని, శ్రద్ధతో ఆలోచించేట్లు సామూహిక చర్చా కార్యక్రమాలు నిర్వహించారు.

రెండు వేర్వేరు ప్రాంతాలనుండి వచ్చినవారైనప్పటికీ, అభ్యాసీలందరూ చాలా త్వరగా కలసిపోయి, కొన్ని సమిష్టి సాంస్కృతిక కార్యక్రమాలు తయారు చేసారు. రెండు ఖండాల యువత, ఒక పాటను రికార్డ్ చేసి మాస్టర్‌కు వినిపించారు.

సెమినార్ చివరి రోజున, ఫిబ్రవరి పదిహేడోతేదీ నాడు, మాస్టర్ సత్సంగ్ నిర్వహించి, ఆ తరువాత సెమినార్‌లో పాల్గొన్న వారందరినీ మధ్యాహ్న భోజనానికి ఆహ్వానించారు. ఆయన నుండి వారికి అదొక ప్రత్యేక కానుక. వాళ్ళు, ఒక చిన్న సాంస్కృతిక కార్యక్రమం మాస్టర్ కోసం ప్రదర్శించారు. రష్యన్ జానపద నృత్యం, వివిధ భాషల పాటలు. మాస్టర్, ఈ విశ్వం ఒక అంతంలేని ఆరంభమని చెప్పారు. కొందరు సహజ మార్గ సాధకులు, ఈ జీవిత కాలంలో చివరి లక్ష్యం చేరారన్నది తెలుపుతూ, ఈ మధ్య వచ్చిన విస్పర్ సందేశాలను చెప్తూ, అందరికీ స్ఫూర్తిని ఇచ్చారు. మనలో ప్రతి ఒక్కరికీ దీనికి అవకాశం ఉందని, ఒక మార్గదర్శకుడు ఉన్నాడని. ఇది, ప్రేమ, శరణాగత స్థితులు ముఖ్య ఆధ్యాత్మిక లక్షణాలుగా అభివృద్ధి చేసుకొంటూ గమ్యాన్ని చేరుకోగలమన్న ఆశ అందరిలోనూ తెచ్చింది.

మాస్టర్ ప్రిఫెక్ట్‌లను తయారు చేస్తూ, తీరిక లేకుండా పనిచేస్తున్నారు. ఈ సెమినార్‌తో బాటు, స్కాలర్‌షిప్ ట్రైనింగ్ ప్రోగ్రాం కూడా జరుగుతూ ఉండడం వల్ల, మాస్టర్ గారు దాదాపు ముప్పై ఆరు మందిని రెండు వారాలలో ప్రిఫెక్ట్‌లుగా చేయడం అవసరమయ్యింది. ఆయన రోజుకు మూడు ప్రిఫెక్ట్‌లను చేసేందుకు అవసరమయ్యే సిట్టింగ్‌లను ఇవ్వడం, భౌతికంగా ఆయన శక్తిని హరింపజేసి, చాలా అలసట కలుగ జేసింది.

### ఫిబ్రవరి పదిహేనవ తేదీ, వసంత పంచమి.


మాస్టర్ ఉదయాన్నే అలసి పోయి, శక్తి లేకుండా కనిపించినా, సమయానికి ముందే తయారయిపోయారు. ఆయన ఉదయం సత్సంగ్ నిర్వహించారు. ఆ తరువాత, ఉరుములు మెరుపులతో, భారీ వర్షం కురిసింది. మాస్టర్, ఆ శుభ దినపు ప్రాధాన్యత గురించి, లాలాజీ గారు ఈ భూమిపై అవతరించిన ఉద్దేశ్యం గురించి ప్రసంగించారు. సత్సంగ్ ప్రారంభమైనప్పుడు, వర్షం పడబోతోందని మనకు తెలియదు, కానీ, వర్షం పడింది. ఇలాంటి సందర్భాలలో వర్షం రావడం శుభప్రదమైనదని అన్నారు.

తరువాత, మాస్టర్ గార్డెన్ ఆఫ్ హార్ట్స్ లోని సో॥ సత్‌బీర్ ఫ్లాట్‌లో తమకోసం నవీకరణ చేయబడిన నివాసాన్ని ప్రవేశించి, ఆదివారం వరకూ అక్కడే ఉండడానికి నిశ్చయించారు. మాస్టర్ సిట్టింగ్‌లతో తీరిక లేకుండా ఉన్నారు. బొంగురు గొంతుతో బాధపడుతూ, నీరసంగా ఉన్నప్పటికీ వారి పని ఆగలేదు. ఆదివారం నాడు, దాదాపు ఒక గంటా ఇరవై నిముషాలు సాగిన సత్సంగ్ నిర్వహించారు. ఆ తరువాత బేస్‌మెంట్ హాల్‌కు వెళ్ళి, సౌత్ అమెరికన్ అభ్యాసీలు, స్కాలర్‌షిప్ ట్రైనింగ్ కార్యక్రమంలో పాల్గొంటున్న అభ్యాసులతో బ్రేక్ ఫాస్ట్ చేసారు. ఆ తరువాత ఆయన, తిరిగి సో॥ సత్‌బీర్ ఇంటికి వెళ్ళిపోయారు. బాగా అలసిపోయి ఉన్నప్పటికీ, ఇంకా కొన్ని సిట్టింగ్‌లు ఇవ్వాల్సి ఉండడంతో ఆ పనిని పూర్తి చేసారు. ఒక అభ్యాసి, మాస్టర్‌ని మీరు ఇలా ఎందుకు




ఎక్కువగా పని చేస్తున్నారు ఇంకొకరికి ఇవ్వవచ్చు కదా అని అడిగినప్పుడు, మాస్టర్, "నా ఆరోగ్యం బాగులేనప్పుడు, అలా చేయడం అవసరమైనప్పటికీ, ఇప్పుడు నా ఆరోగ్యం బాగా ఉంది కాబట్టి, నా విధిని నేను నిర్వర్తించాలి, ప్రిఫెక్ట్ సిట్టింగ్‌లు ఇవ్వడం నా బాధ్యతల్లో ఒకటి" అన్నారు.


## నూతన ప్రచురణలు



సహజ్ మార్గ్ మియాండరింగ్స్
(ఇంగ్లీష్ పుస్తకం)




ఫెయిత్
(ఇంగ్లీష్ పుస్తకం)



రిలీజియన్ & స్పిరిచ్యుయాలిటి
(ఇంగ్లీష్ పుస్తకం)




హార్ట్ స్పీక్స్– 2006
(హింది పుస్తకం)



లవ్ & డెత్
(ఇంగ్లీష్ పుస్తకం)


డౌన్ మెమొరి లేన్ సంపుటి– 1
(తమిళ పుస్తకం)



ది స్పైడర్స్ వెబ్ సం॥ 1
(ఇంగ్లీష్ పుస్తకం)



మెస్సేజెస్ యూనివర్సల్ సం॥ 2
(హింది పుస్తకం)



రియాలిటి అట్ డాన్
(ఇంగ్లీష్ పుస్తకం ఆడియో సి. డి.)

# పూజ్య లాలాజీ గారి 140వ జన్మదిన ఉత్సవాలు

## నార్త్

గుర్గావ్, ఉత్తరప్రదేశ్‌లలోని అలాహాబాద్, బలియా, కాన్పూర్, లాల్‌గంజ్, గోలా గోకర్‌నాథ్ లాంటి సెంటర్లలో జన్మదిన ఉత్సవాలను ఆర్ద్ర హృదయముతో, ఉత్సుకతతో నిర్వహించారు. చండీఘడ్, సోనేపత్, పాటియాలా, బవానీ సెంటర్లు మరియు జోన్ 10 సెంటర్లు కూడా ఉత్సవాలు నిర్వహించారు. ఈ మూడు రోజులూ పెద్ద సంఖ్యలో అభ్యాసీలు పాల్గొన్నారు.

## ఈస్ట్

కోల్‌కత్తా, సిలిగురి మరియు ఖరగ్‌పూర్ సెంటర్లు ఉత్సవాలను నిర్వహించి దగ్గరి సెంటర్ల అభ్యాసీలకు ఆతిథ్యమిచ్చాయి. ఉపన్యాసాలు, అంతః పరిశీలన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సహజమార్గాన్ని లోతుగా అర్థము చేసుకోవడానికి ఇదొక అవకాశము.

## సౌత్

ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్ మరియు విజయవాడ సెంటర్లవారు మూడు రోజులపాటు ఉత్సవాలని నిర్వహించారు. పాల్గొన్నవారి ఆధ్యాత్మిక ఉన్నతికై గ్రూప్ డిస్కషన్స్, ప్రెజెంటేషన్స్, క్విజ్ మరియు వీడియో ప్రదర్శనలు జరిగాయి. కర్ణాటకలోని బెంగళూరు, కోలార్, మంగళూరు, చెన్నాపట్న, గుల్బర్గా, హుబ్లీ, బీదర్ మరియు రాయచూర్ సెంటర్లలో ఉత్సవాలు నిర్వహించారు. దగ్గరి సెంటర్ల నుండి చాలామంది అభ్యాసీలు పాల్గొన్నారు. గ్రూప్ డిస్కషన్స్ మరియు ఉపన్యాసాలతో పాటు ఎస్సే రైటింగ్ సర్టిఫికెట్ల బహుమతి ప్రధాన కార్యక్రమము కూడా జరిగింది. కేరళలోని త్రివేండ్రము, అళువా మరియు పయ్యనూర్ సెంటర్లలో ఉత్సవాలు నిర్వహించారు. తమిళనాడులోని మదురైలో నిర్వహించిన ఉత్సవములో 200 మంది అభ్యాసీలు పాల్గొన్నారు.

> "ఆనందము ఎక్కడో బయట లేదు. అది మన ధ్యాసని కేంద్రీకరించడములో, ఇతరుల పట్ల వ్యవహరించే తీరులోని నిలకడలో మరియు మనసుని ఉపసంహరించుకోవడములోనే ఉంది. ఈ రహస్యము తెలిసినవారు ఆనందాన్ని బయట అన్వేషించవలసిన అవసరము లేదు."
>
> పూజ్య లాలాజీ మహరాజ్

## వెస్ట్

దేశ పశ్చిమ ప్రాంత సెంటర్లైన గుజరాత్‌లోని అహ్మదాబాద్, మహరాష్ట్రలోని నాగ్‌పూర్, షోలాపూర్, ముంబయి సెంటర్లు, రాజస్థాన్‌లోని జోధ్‌పూర్, ఆల్వార్ సెంటర్లు ఉత్సవాలని నిర్వహించారు.


అళువా


బికనీర్


మంగళూరు


గుల్బర్గా


హుబ్లి


భిల్వారా


అహ్మదాబాద్


చెన్నపట్న


ముంబయి


మిర్జాపూర్


కాన్పూర్


నాగ్‌పూర్


విజయవాడ


అలహాబాద్


ఫుల్గావ్



కర్నూలు


వారణాసి


లక్నో


కోల్‌కత్తా


బెంగళూరు

# సెమినార్స్

## కోల్‌కత్తా – జోనల్ సమావేశము



జనవరి 5,6 తేదీలలో పశ్చిమ బెంగాల్‌లోని వివిధ సెంటర్ల నుండి దాదాపు 70 మంది అభ్యాసీలు సమావేశమయ్యారు. ఇలాంటి సమావేశాలు, సందర్శించే అభ్యాసీలు ఆధ్యాత్మికతతో నింపబడిన వాతావరణాన్ని ఆనందించడానికి ఒక అవకాశముగా నిలుస్తాయి. ఎందుకంటే ఇంతవరకు ఈ జోన్‌లో కేవలము కోల్‌కత్తా మరియు సిలిగురి – రెండు ఆశ్రమాలు మాత్రమే ఉన్నాయి. మూడవ ఆశ్రమము గ్యాంగ్టక్ నిర్మాణము పూర్తి కావచ్చింది.

సత్సంగ్ తరువాత సో॥ మహేష్ భరద్వాజ్ మరియు సో॥ జెసెల్ మెహతా సహజమార్గ మౌలిఖ అంశాలపై ప్రజెంటేషన్ ఇచ్చారు. దీని తరువాత సో॥ శరద్ జవహర్ మరియు సోదరి లీనా డేవ్ ధ్యానము, క్షాళన అంశాలపై సెషన్స్ తీసుకున్నారు. మధ్యాహ్న భోజనము తరువాత దుర్గాపూర్ నుండి వచ్చిన సో॥ పరిమల్ జానా ప్రార్థన అనే అంశముపై మరియు ఖరగ్‌పూర్ నుండి వచ్చిన సోదరి చందేర్‌కంఠ అరోర దినచర్య వ్రాయటము అనే అంశముపై ఆసక్తికర సెషన్స్ నిర్వహించారు. కోల్‌కత్తాకు చెందిన 100 మందికి పైగా అభ్యాసీలు రాత్రి ఆశ్రమములోనే బస చేశారు. తరువాతి రోజు ఉదయపు సత్సంగ్ తరువాత ZIC సో॥ అజయ్ భట్టర్ లక్ష్యము పట్ల తీవ్రతతో దానిని సాధించడానికి కృషి చెయ్యాలని నొక్కి వక్కాణించారు. ఈ రెండు రోజుల సెమినార్‌పై అభ్యాసీలు వారి అనుభూతిని పంచుకోవాలని కోరారు. అందరూ మధుర స్మృతులతో, ప్రేమతో తమ హృదయాలను మాస్టర్‌తో ఐక్యము చేసి వీడ్కోలు



## పబ్లికేషన్ వర్క్‌షాప్, హుబ్లి

జనవరి 19, 20 తేదీలలో బెంగళూరు నుండి వచ్చిన సో॥ వెంకట్ రావ్ మరియు వారి జట్టు హుబ్లి, సిర్సి, గదగ్, నవనగర్, కరూర్, రణెబెన్నూరు, ధార్వాడ్, దావనగెరె మరియు బెల్గామ్ సెంటర్ల నుండి వచ్చిన దాదాపు 45 మంది అభ్యాసీలకు హుబ్లి సెంటర్లో ఒక కార్యక్రమాన్ని నిర్వహించారు. 19వ తేదీ సో॥ వెంకట్ 'సేవ' అనే అంశముపై ఉపన్యసించారు. మాస్టర్ గారి ఉపన్యాసాలలో ఈ అంశానికి చెందిన విషయాలను సూచించే వీడియోలను ప్రదర్శించారు. పాల్గొన్నవారిని జట్లుగా విభజించి వారికి ఇచ్చిన అంశాలపై చిన్న నాటకాలు వేయించారు. పుస్తక విక్రయ పద్ధతులను వివరించారు. రెండవ రోజు సహజమార్గ సాహిత్య ప్రాముఖ్యాన్ని వివరించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయము ఆరు గంటలకు వాలంటీర్లను బుక్‌స్టాల్ ఏర్పాటు చేయమన్నారు. స్టాల్స్ ఏర్పాటు చేసేటప్పుడు మరియు విక్రయాలు జరిపేటప్పుడు వాలంటీర్ల ముఖాలలో ఉత్సాహము ప్రస్ఫుటముగా కనిపించింది. అందరినీ ఆశ్చర్యపరుస్తూ పుస్తక విక్రయాల ద్వారా 48,000 రూపాయలు వసూలయ్యాయి. సాయంత్రము 5 గం॥ సత్సంగ్ తరువాత కార్యకమముపై అభిప్రాయాలను సేకరించి వర్క్‌షాప్ ముగించారు.

## అభేదోన్‌పురా, ఉత్తరప్రదేశ్

అభేదోన్‌పురాలోని ఒక పాఠశాల భవంతిలో ఫిబ్రవరి 17న ఒక సమావేశాన్ని నిర్వహించగా దాదాపు 150మంది పాల్గొన్నారు. ఇందులో పాఠశాలకి చెందిన మేనేజ్‌మెంట్ సిబ్బంది, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు స్థానిక అభ్యాసీలు పాల్గొన్నరు. సో॥ సుభాష్ చంద్ర ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

సో॥ R.S. ఇండోలియా సహజ మార్గాన్ని పరిచయము చేసి మానవ వికాసములో ధ్యానము యొక్క పాత్ర అనే అంశముపై వివరణ ఇచ్చారు. సో॥ G.S. గిల్ ఆధునిక జీవనములో సహజమార్గము అనే అంశముపై మాట్లాడారు. ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, ధ్యానము ద్వారా ఏకాగ్రతను సాధించవచ్చని, కానీ ఏకాగ్రత సాధించడము ధ్యాన ఉద్దేశ్యము కాదని వారు వివరణ ఇచ్చారు.

సోదరి ఉషా గిల్ మతము, ఆధ్యాత్మికత అనే అంశముపై మాట్లాడి, తరువాత ప్రశ్నోత్తర కార్యక్రమాన్ని నిర్వహించారు. పాల్గొన్నవారు సహజమార్గ సిద్ధంతానికి చెందిన పుస్తకాలను కొన్నారు, చివరిగా ఏర్పాటు చేసిన భోజనాన్ని అందరూ ఆనందముగా భుజించారు.



# ఎస్సే ఈవెంట్ సర్టిఫికెట్ బహుమతి ప్రధానము




దేశములోని వివిధ సెంటర్లలో ఆల్ ఇండియా ఎస్సే ఈవెంట్ 2012 విజేతలకు సర్టిఫికెట్ల బహుమతి ప్రధాన కార్యక్రమాలని నిర్వహించారు.

సో॥ N. ప్రకాశ్, సో॥ ZIC T.V. విశ్వనాథ రావ్, మరియు తిరుప్పూర్ CIC సో॥ S. రవి సుబ్బియన్ ఫిబ్రవరి 3న చెట్టిపాళ్యము, తిరుప్పూర్ ఆశ్రమాలలో బహుమతులను ఇచ్చారు.




ఇలాంటి కార్యక్రమాలని ఫిబ్రవరి 3న గుల్బర్గాలో మరియు ఫిబ్రవరి 10న హుబ్లిలో నిర్వహించారు. హుబ్లిలో కార్యక్రమానికి ధార్వాడ్ జిల్లా DDPI శ్రీ వర్ధన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. బళ్ళారిలో జరిగిన కార్యక్రమానికి ASM కళాశాల ప్రిన్సిపల్ డా॥ K తేజస్ మూర్తి ముఖ్య అతిథిగా వచ్చారు. బీదర్, రాయచూర్‌లలో ఫిబ్రవరి 3న ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిబ్రవరి 10న బెంగళూరులో కర్ణాటక సౌత్ జోన్‌కి సోదరి సీతా కుంచితపాదం ఆధ్వర్యములో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.




తమిళనాడు నార్త్ జోన్‌కి ఈ కార్యక్రమాన్ని తిరుచ్చిలో నిర్వహించారు. ఆత్మ హాస్పిటల్ మరియు రిసెర్చ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ మరియు చైర్మన్ అయిన డా॥ K. రామకృష్ణన్ ముఖ్యాతిథిగా విచ్చేశారు. మొరాదాబాద్‌లో ఈ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 17న నిర్వహించారు.

పాన్వెల్‌లోని BMAలో ముంబయి ప్రాంతానికి ఈ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 10న నిర్వహించారు. ఈ కార్యక్రమము డా॥ కవితా గుప్తా, (IAS) భారత్ ప్రభుత్వ విదేశీ లావాదేవీల శాఖ అడిషనల్ డైరెక్టర్ గారి ఆధ్వర్యములో జరిగినది. సోదరి అనురాధ మరియు సో॥ సంజయ్ భాటియా గౌరవాధ్యక్షత వహించారు.




కోల్‌కత్తాలోని BMAలో బాంబే, కోల్‌కత్తా ఉన్నత న్యాయస్థాన రిటైర్డ్ జస్టిస్ చిట్టతోష్ ముఖర్జి విజేతలకు బహుమతులని అందజేశారు. ఈ కార్యక్రమములో భాగముగా వారిలో జనించిన ఆలోచనల్ని వారి జీవితములో ఆచరణలో పెట్టాలని సో॥ అజయ్ భట్టర్ విద్యార్థులను కోరారు – ఇవి మాత్రమే ఈ కార్యక్రమాన్ని అర్థవంతము చేస్తాయి అని వారు ప్రస్తావించారు.

సిలిగురి, డార్జలింగ్ మరియు గ్యాంగ్టక్ ప్రాంతాల వారు జనవరి 27న సిలిగురిలో జరిపిన కార్యక్రమములో పాల్గొన్నారు. జ్ఞానజ్యోతి కళాశాల ప్రిన్సిపల్ మరియు UNESCO కన్సల్టెంట్ అయిన ప్రొఫెసర్ జయరామన్ సురేష్ గౌరవాధ్యక్షత వహించారు.














## కర్నూలు ఆశ్రమ స్థల రిజిస్ట్రేషన్

10 ఎకరాల ఆశ్రమ స్థలానికి, 30 ఎకరాల అభ్యాసీల కాలనీకి రిజిస్ట్రేషన్ కొరకు SRCM జాయింట్ సెక్రటరీ A.P. దొరై డిసెంబర్ 27న కర్నూలుకు వచ్చారు. సత్సంగ్ తరువాత కర్నూలుకు 13 కి.మీ.ల దూరములో బస్తీపాడు గ్రామ సరిహద్దులో ఉన్న కొత్త ఆశ్రమానికి వెళ్ళారు. మాస్టర్‌ను ఎల్లవేళలా సంతోషముగా ఉంచడము ఎలా? అనే గ్రూప్ డిస్కషన్‌లో వారు పాల్గొన్నారు. ప్రెజెంటేషన్స్ తరువాత, మనుష్యుల మధ్య నిజమైన సోదరభావము పెంపొందడానికి మన మధ్యనున్న తేడాలను వదిలిపెయ్యాలని వారు చెప్పారు. మన ఆశ్రమాలని వీలైనంత ఎక్కువగా వినియోగించుకోవడము ద్వారా మాస్టర్‌ని నిజంగా సంతోషముగా ఉంచడానికి ఒక మార్గము అని వారు సలహా ఇచ్చారు. మధ్యాహ్న భోజనము తరువాత ప్రశ్నోత్తరాల కార్యక్రమములో సహజమార్గ సాధనపై వివరణలు ఇచ్చారు.

సాయంత్రము సత్సంగ్ తరువాత ఉపాధ్యాయులకి ఒపెన్‌హౌస్ నిర్వహించారు. నంధ్యాల మరియు నందికొట్కూర్ లాంటి దూర ప్రాంతలనుండి వచ్చిన వారితో కలిపి మొత్తము 60 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కోస్తా ఆంధ్రా ZIC సో॥ మధు కొత్తపల్లి గారు కూడా ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.

డిసెంబర్ 28న సత్సంగ్ తరువాత సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ అయ్యింది. అందరూ కలిసి కొత్త స్థలము దగ్గరికి వెళ్ళారు, అక్కడ 200 మంది ఉన్నారు. మొదట కొందరు యువ అభ్యాసీలు మట్లాడిన తరువాత CIC సో॥ రవీంద్రనాథ్ మరియు ZIC సో॥ గంగాధర్ తదితరులు మాట్లాడారు. కాలనీ మరియు ఆశ్రమముతో పాటు సంఘాన్ని త్వరగా పూర్తి చెయ్యడానికి మాస్టర్ చెప్పిన సలహాలను సో॥ దొరై వివరించారు. ఈ కార్యక్రమము సత్సంగ్‌తో ముగిసింది.



## షోలాపూర్ ఆశ్రమము, మహారాష్ట్ర

డిసెంబర్ 30, 2012న వీడియో ద్వారా మాస్టర్‌గారు షోలాపూర్ ఆశ్రమ ధ్యానమందిరాన్ని ప్రారంభించారు. షోలాపూర్ ఆశ్రమము నగరానికి 5 కి.మీ.ల దూరములో అక్కలకోట్ రహదారిలో 1.5 ఎకరాల స్థలాన్ని కలిగి ఉంది. 3500 చదరపు అడుగుల విస్తీర్ణము ఉన్న ధ్యానమందిరము దాదాపు 850 మంది అభ్యాసీలకు సదుపాయము అవుతుంది. వేప, రావి చెట్లతో పాటు వివిధ రకాల 500 చెట్లతో పరిసరాలు ఎంతో పచ్చగా ఉండి మాస్టర్‌గారికి ఎంతో సంతోషాన్ని కలిగించాయి. వీడియో చూస్తూ మాస్టర్‌గారు స్థలాన్ని గురించి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. 23 సంవత్సరాల క్రితం తను షోలాపూర్ సందర్శించినప్పుడు అక్కడ టెలిఫోన్ టవర్‌కి నడుచుకుంటూ వెళ్ళి చెన్నైలో ఉన్న తన కుటుంబ సభ్యులకు వారు ఫోన్ చేసిన సందర్భాన్ని వారు గుర్తు చేసుకున్నారు. ఆశ్రమ స్థలము అక్కడి నుండి ఖచ్చితముగా అర కిలోమీటరు దూరములో ఉంది. వీడియో చూసిన తరువాత మాస్టర్‌గారు ఆశ్రమాన్ని పూజ్య బాబూజీ మహరాజ్‌కి అంకితము చేశారు. ఈ ఆనందమయ సమయములో అక్కడ ఉన్న కొందరు షోలాపూర్ అభ్యాసీలకు వారు ప్రసాదాన్ని పంచారు.

## మొరాదాబాద్

సో॥ రాజ్ కిషోర్ జనవరి 27న మొరాదాబాద్ ఆశ్రమములో 47 మంది అభ్యాసీలకు ఒక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. అందరినీ చిన్న గ్రూపులుగా విభజించి నాలుగు భాగాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటి భాగము స్వయం అంతర్గత పరిశీలన మరియు అంతర్గత జాగృతి అంశాలను వక్కాణించింది. ఈ అంశాలను వివరించడానికి మాస్టర్ గారి భోధనలను మరియు కొటేషన్స్‌ని ముఖ్యముగా ప్రస్తావించారు. రెండవ భాగము ధ్యానానికి చెందిన వివిధ అంశాలను, వివరణలను దృశ్య సహాయముతో వివరించారు. ఇందులో భాగముగా ఈ అంశానికి సంభందించిన, ఎంపిక చేసిన విస్పర్స్ సందేశాలను చేర్చారు.

మూడవ భాగము జట్టుగా పనిచేయడానికి చెందినది, జట్టుగా పనిచెయ్యడానికి చెందిన వ్యవహారిక అనుభవాలు, ఆచరణకు చెందిన నేర్చుకోవలసిన అంశాలను అభ్యాసీలను జట్లగా విభజించి ఇచ్చారు. టీ బ్రేక్ తరువాత చివరి భాగములో వీడియో ప్రదర్శన జరిగింది, తరువాత వీటిపై అంతః పరిశీలన జరిగింది. అభ్యాసీలందరూ ఈ కార్యక్రమముపై తమ అనుభవాన్ని, అభిప్రాయాన్ని పంచుకున్నారు.



## తిరుచ్చి

ఫిబ్రవరి 4న తిరుచ్చిలోని భారతీదాసన్ యూనివర్సిటీ, సురియూర్‌లో ఒపెన్ హౌస్ నిర్వహించారు. దాదాపు అరవై మంది పోస్ట్ గ్రాడ్యుయేట్స్, రీసెర్చ్ స్కాలర్స్, టెక్నికల్ ఆఫీసర్స్ మరియు వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

సోదరి అన్నా జొయిసి సమావేశానికి వచ్చిన వారిని స్వాగతించి, SRCM వైస్ ప్రెసిడెంట్ సో॥ కమలేష్ పటేల్‌ని పరిచయము చేశారు. తరువాత ధ్యానము యొక్క ప్రాధాన్యాన్ని దాని వెనుకనున్న శాస్త్రాన్ని వివరించారు. కార్యక్రమము తరువాత సో॥ కమలేష్ పటేల్ కొంతమందితో సంభాషించారు. చాలా మంది ఈ పద్ధతిని ఆరంభించడానికి తమ సుముఖతను తెలిపారు.

ఫిబ్రవరి 12న తిరుచ్చిలోని భారతీదాసన్ యూనివర్సిటీలోని గ్రహాంతర శాస్త్ర విభాగపు ఆడిటోరియములో ఒపెన్ హౌస్ నిర్వహించారు. దాదాపు యాభై మంది విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్, మరియు మెరైన్ బయోటెక్నాలజీ, మెరైన్ సైన్స్ బోధనా సిబ్బంది పాల్గొన్నారు. తిరుచ్చి CIC సో॥ T.S రఘురాం సభను ఉద్దేశించి మాట్లాడారు. కొందరు విద్యార్థులు వారితో మాట్లాడి ఈ పద్ధతి గిరించి చర్చించారు. కొంతమంది ఈ పద్ధతిని ప్రయత్నించడానికి తమ సుముఖత చూపారు.

## గోలా గోఖర్‌నాథ్, ఉత్తరప్రదేశ్

ZIC సో॥ ప్రభాత్ జనవరి 20న గోలా గోఖర్‌నాథ్ సెంటర్లో వివిధ పాఠశాలలు, కళాశాలల నుండి వచ్చిన 110మంది ఉపాధ్యాయులకు ఒక వర్క్‌షాప్ నిర్వహించారు. సోదరి సుజాత స్వయం కేంద్రీకరణ అనే అంశముపై, సో॥ పంకజ్ ఆధునిక సమాజములో ఉపాధ్యాయుల పాత్ర అనే అంశముపై మాట్లాడారు. సో॥ హేమరాజ్ నేటి యువతకు సమస్యలు – పరిష్కారాలపై వివరణ ఇచ్చారు. ఉపాధ్యాయులు తమ అనుభవాలను సభికులతో పంచుకున్నారు. 40మంది వాలంటీర్లు ఈ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించి విజయవంతము చేశారు.

## కేరళ యాత్ర

విద్యా సంస్థలలో ఒపెన్ హౌస్ మరియు సెమినార్లు నిర్వహించాలన్న ప్రధాన ఉద్దేశ్యముతో జాయింట్ సెక్రటరీ సో॥ A.P దొరై కేరళలో పర్యటించారు. జనవరి 17,18న త్రివేండములోని సైనిక్ స్కూల్ మరియు యునివర్సిటీ కాలేజీలతో ప్రారంభించారు. జనవరి 19న అత్తింగల్‌లో రెండు గ్రూపులతో మరియు కొల్లములో ఒక గ్రూపుని వారు కలిశారు. జనవరి 20న పట్నముతిట్ట మరియు చెంగన్నూరు జిల్లాల్లో కార్యక్రమాలు నిర్వహించారు. 21న కొట్టాయములోని KSEB, మహాత్మ గాంధీ యునివర్సిటి మరియు కుమరనెల్లూరు ఉన్నత పాఠశాలలో మూడు కార్యక్రమాలు మరియు కొచ్చిలోని శ్రీ రామక్రిష్ణ సేవాశ్రములో ఒక కార్యక్రమము నిర్వహించారు. 22న వారు ఆళువ ఆశ్రమములో అభ్యాసీలతో కలిసి NSS ఉన్నత విద్యా పాఠశాలలో (పరక్కడవు), శ్రీ నారాయణ గురు సైన్స్ అండ్ టెక్నాలజీ (కరుమాలూరు) మరియు విద్యాధిరాజా విద్యాభవన్ HS (ఆళువ) లో కార్యక్రమాలు నిర్వహించారు.

లొబెలియా ఉన్నత విద్యాశాలలో (నాయరాంబలము) ఒక కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు త్రిశూరు ఆశ్రమములో 23సాయంత్రము అభ్యాసీలను కలిసి, తరువాత 24 ఉదయాన యూత్‌తో కలిశారు. తరువాత అంబళ్ళూరులో కార్యక్రమము జరిపి సాయంత్రము పాలక్కాడ్‌లో ఒపెన్ హౌస్ నిర్వహించారు. 25న మలప్పురమ్, కోజీకోడ్, వడకరా సెంటర్లలో ఒపెన్ హౌస్ నిర్వహించారు. చివరి ఒపెన్ హౌస్ 27న పయ్యనూర్‌లో జరిపారు.

ఈ కార్యక్రమాలలో సో॥ దొరై గారు గృహస్థ జీవితము గడుపుతూ ఆధ్యాత్మిక సాధన చెయ్యాడము, విలువ ఆధారిత జీవితము, ఆధునిక మానవుడు తన సంస్కారాల నుండి విముక్తి పొందడానికి సహజమార్గము ఎలా సహాయపడుతుంది, మతము – ఆధ్యాత్మికతల మధ్య తేడా, భగవంతుడు అనే అంశాలపై మాట్లాడి, విలువతో కూడిన తరాలను నిర్మించడములో ఉపాధ్యాయుల భాధ్యత పై మాట్లాడారు. సెంటర్లలో అభ్యాసీలతో కలిసి వారి అనుమానాలను నివృత్తి చేశారు. 28 సాయంత్రాన వారు పయ్యనూరు నుండి చెన్నై బయలుదేరి వెళ్ళారు.





## గుజరాత్ – జోనల్ సమావేశము (జోనల్ 6A & 6B)

నిర్వాహకులను, ప్రెసెప్టర్లను కలవడానికి జనవరి 24న సో॥ C రాజగోపాల్ అహ్మదాబాద్ విచ్చేశారు. అహ్మదాబాద్ మరియు గాంధీనగర్ సెంటర్ల ప్రెసెప్టర్లను కలిసి వారికి క్రమబద్ధమైన సాధన, వారి మధ్య సోదరభావ ప్రాముఖ్యాన్ని నొక్కి వక్కాణించారు. వారు ప్రెసెప్టర్లు మారుమూల సెంటర్ల అభ్యాసీలను కలిసి మిషన్ పనికి వారిని ప్రోత్సహించమన్నారు.

జనవరి 25న సో॥ రాజగోపాల్ జోన్ 6A – మెహసానా, పాలన్‌పూర్, హిమ్మాత్‌నగర్, జామ్‌నగర్, భుజ్ మరియు రాజ్‌కోట్ సెంటర్ల ప్రెసెప్టర్లను కలిశారు. తరువాత వారు మారుమూల సెంటర్ల కో–ఆర్డినేటర్స్‌తో కలిశారు. తరువాత రోజు జోన్ 6A & 6B ప్రెసెప్టర్లతో సమావేశమయ్యారు. ఇందులో ప్రశ్నోత్తరాల కార్యక్రమము మరియు 'సాధన మరియు ప్రెసెప్టర్ల పాత్ర' కార్యక్రమాలు జరిగాయి.

27న సో॥ రాజగోపాల్ సాధన మౌలిఖాంశాలు మరియు సహజమార్గ పరిచయము అనే అంశాలపై మాట్లాడారు. నవసారి, బరోడా, బారుచ్, అంకలేశ్వర్ మరియు సెలాంబ సెంటర్ల ప్రెసెప్టర్లను కలిశారు.

ఈ మూడు రోజులు అందరూ మాస్టర్ ఉనికిని అనుభూతి చెందారు. అందరూ సో॥ రాజగోపాల్‌కి కృతజ్ఞతలు తెలిపి, మిషన్ అభివృద్ధికి తాము కట్టుబడి ఉంటామని చెప్పారు.

## సత్కోల్ ఆశ్రమం, ఉత్తరాఖండ్

డిసెంబర్ 30, 31 తేదీల్లో, సోదరీ మణులు ఛవి, పూనమ్ బబ్బర్, విమ్లా షెయురోన్ ఇంకా సోదరుడు జిగ్నేష్‌లు హిందీలో రెండు రోజుల పాటు నిర్వహించిన ప్రిఫెక్ట్‌ల అభివృద్ధి కార్యక్రమంలో ఉత్తరాఖండ్‌కు చెందిన నలభైనాలుగుమంది ప్రిఫెక్ట్‌లు పాల్గొన్నారు.

మాస్టర్‌గారి సన్నిధిని ఎల్లప్పుడూ బలంగా అనుభూతి చెందుతూ, విశాల హృదయాలతో, పెంపొందిన సోదరభావంతో, అక్కడ ఉన్న వారందరూ, తీవ్ర సాధనతో, మాస్టర్‌ని సంతృప్తి పరిచే రీతిలో అభ్యాసం చేస్తామని వాగ్దానం చేసారు. ప్రతి సెషన్ తరువాత, కొన్ని అభ్యాసాలు, ఆచరణాత్మకమైన అభ్యాసాలు, తమ పనిని మరింతగా నేర్చుకోవడానికి చేయబడ్డాయి. కొన్ని బాబూజీ గారి విస్పర్స్ సందేశాలు, మాస్టర్ గారి ప్రసంగాలూ, నిశబ్దంగా అవగాహన చేసుకొని, అంతర్గతం చేసుకోవడానికి, ప్రదర్శించబడ్డాయి. ఇవన్నీ, వారు తమలో తాము శోధించి, అర్థం చేసుకొని, ఒక క్రొత్త చైతన్యంతో, తాజాదనంతో, దిశానిర్దేశులై, తమ ప్రిఫెక్ట్ పనికి కావల్సిన విషయాలను ఆకళింపు చేసుకొని వెళ్ళారు.

## ప్రిఫెక్ట్ సెమినార్, తిరుచ్చి

తిరుచ్చి ఆశ్రమంలో, జనవరి 21 –25 తేదీల మధ్య సో॥ సంతోష్ శ్రీనివాసన్ సూత్రధారణలో ఒక ప్రిఫెక్ట్ సెమినార్ నిర్వహించబడింది. 63 మంది మన దేశ ప్రిఫెక్టులు, కొంతమంది విదేశీ ప్రిఫెక్ట్‌లు ఈ ఆశ్రమనివాసం తప్పనిసరైన సెమినార్‌లో పాల్గొన్నారు. అన్ని అంశాలలోనూ, మాస్టర్‌గారి ప్రమేయం ఉంది. ఈ సెమినార్ ముఖ్య ఉద్దేశ్యం, ప్రిఫెక్ట్, తన కోసమూ, తన బాధ్యతగాగల అభ్యాసీలకు ఒక బలమైన పునాదికోసమూ, తన పాత్రను అర్థం చేసుకోవడము, తన ప్రవర్తన, అభ్యాసుల సాధన పట్ల సరైన పైఖరి అలవరచుకోవడం.

మాస్టర్‌గారు 22 జనవరి నాడు తిరుచ్చి చేరారు. సెమినార్, జరగవలసిన విధంగా సాగిపోయింది. ప్రసంగాలు, అంతఃశోధన, చర్చలు, నాటకీయ అభ్యాసాలతో, సచేతనతో, అంతఃశోధనకు, సాధనకు, ఇంకా సత్సంగ్‌కు కేటాయించిన కావలసినంత సమయంతో సెమినార్ సాగింది. మాస్టర్, 23 నాడు సత్సంగ్ నిర్వహించి, ఒక ప్రిఫెక్ట్ ఎలా ఉండాలి అన్న విషయం పై ప్రసంగించారు. ప్రతిరోజూ సత్సంగ్‌తో మొదలైంది. 24వ తేదినాటి చర్చాంశం, సిట్టింగ్ ఇచ్చేప్పుడు, మాస్టర్‌తో అనుసంధానం కావడం ఎలా అన్న అంశం మీద ఉండింది.

25 వ తెదీనాడు సో॥ కమలేష్ పటేల్ సత్సంగ్ నిర్వహించి, ప్రిఫెక్ట్ పని గురించిన అనేక అంశాలపై మాట్లాడారు. సో॥ కృష్ణ ఆ సాయంత్రమ్, మనం సహజ మార్గాన్ని ఎంతగా అర్థం చేసుకొన్నాం అన్న అంశంపై ఒక ప్రసంగం ఇచ్చారు. దాని తరువాత ప్రశ్నోత్తరాల కార్యక్రమం జరిగింది. మాస్టర్ గారిచ్చిన సత్సంగ్, ప్రసంగాలతో, సెమినార్ 26వతేదీనాడు ముగిసింది. ప్రిఫెక్ట్‌లందరూ ప్రతి సాయంత్రమూ జానకి ఫార్మ్‌లో, మాస్టర్ గారితో సమయం గడిపి రాత్రి భోజనం చేసేవారు. ఈ సెమినార్, ప్రతిఒక్కరిలోను తమ అనుభవాలను బాగా అర్థం చేసుకొని, తమకందిన దిశా ధ్యేయంతో, ఒక క్రొత్త శక్తి తో తమ పనిని కొనసాగించడానికి తిరిగి వెళ్ళారు.





# సహజ మార్గ యువత కార్యకలాపాలు

## నాచిపాళ్యం ఆశ్రమం, కోయంబత్తూర్



కోయంబత్తూర్, పొలాచ్చి, పళని నుండి వచ్చిన ముప్పై మంది యువత, కోయంబత్తూర్ లోని నాచిపాళ్యం ఆశ్రమంలో 29.30 డిసెంబర్ రోజుల్లో నిర్వహించబడిన కార్యక్రమంలో పాల్గొన్నారు. సత్సంగ్ అయిన తరువాత పరస్పర పరిచయాలతో కార్యక్రమం ప్రారంభమయ్యింది. గమ్యము, విశ్వదృష్టి, సాధన పట్ల పైఖరి, ఏకత్వము ఇంకా సోదరభావము అన్న విషయాలపై అంతఃశోధన, సామూహిక చర్చా కార్యక్రమాలు నిర్వహించారు. జట్ల నిర్మాణానికి తోడ్పడే ఆటలు, పాటలు, పాల్గొన్నవరందరినీ ఒక కుటుంబంలాగా దగ్గరకు చెసి, వారిలో సోదరభవాన్ని పెంపొందింపచేయడానికి సహాయపడ్డాయి.

'సేవ – ఆధ్యాత్మిక పురోగతికి ముఖ్యావసరం' అన్న విషయంపై చర్చను జోనల్ ఇన్ ఛార్జ్ సో॥ విశ్వనాథ రావు నిర్వహించారు. క్రెస్ట్ పై వివరణలనిచ్చిన ఒక అంశం, యువతలో, క్రెస్ట్ కార్యక్రమాలలో పాల్గొనాలనే ఆలోచనను జాగృతం చేసింది. రెండవ నాటి కార్యక్రమంలో, బాబూజీ గారిస్తున్న విస్పర్ సందేశాలు, మాస్టర్ గారి ప్రసంగాలు, యువతకు ప్రోత్సాహము, ప్రేరేపణ కలిగించే తదితర వీడియో ప్రదర్శనలు కొనసాగాయి.

## యూత్ సెమినార్, పన్వేల్ ఆశ్రమం, ముంబై

జనవరి 26–27 తేదీలలో మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలనుండి వచ్చిన దాదాపు వమ్ద మంది యువత, పన్వేల్ ఆశ్రమం, ముంబైలో సమావేశమయ్యారు. 'మాస్టర్ గారి దృక్పథానికి అనుగుణంగా పని చేయడం' అన్న విషయంపై ఆధారితమైన ఈ సెమినార్‌లో, 'బికమింగ్ విషనరీస్' అన్న మాస్టర్ గారి ప్రసంగం, యువత అందరూ కలసి కట్టుగా, సామరస్యతతో పనిచేయాల్సిన అవసరాన్ని వారికి గుర్తింపజేసింది.

'నాసా' ఆట, కలసి పని చేయడానికి అవసరమైన లక్షణాలను అందరికీ తెలిపింది. క్రెస్ట్ కార్యక్రమాలకు హాజరైన వారు, రిట్రీట్ సెంటర్‌లకు వెళ్ళిన వారు తమ అనుభవాలను పంచుకోవడం, అందరిలో కుతూహలాన్ని రేకెత్తించి, వాళ్ళుకూడా క్రెస్ట్, రిట్రీట్ సెంటర్‌లకు వెళ్ళడానికి ప్రేరేపించింది.

## బెంగళూరు

జనవరి 18–20 ల మధ్య, క్రెస్ట్, బెంగళూరు, ఎనభై రెండు యువ అభ్యాసీలను స్వాగతిమ్మించింది. ఈ బెంగులూరు నుండి వచ్చిన యువత, క్రెస్ట్‌కు మొదటిసారి వచ్చారు. తెల్లవారుఝామున నాలుగుంపావు నుండి, రాత్రి పది గంటల వరకూ, క్రెట్ కార్యక్రమాలు వరందరినీ అప్రమత్తంగా ఉంచాయి.

అక్కడి ఉపన్యాసాలలో, 'మనల్ని మార్చుకోవడానికి మనం మనపై పనిచూకోవడం' (సో॥ గోపాలన్), 'అనంత శక్తి కల విత్తనాలు'(సో॥ బద్రేష్), 500ల గొర్రెల కంటే ఒక సింహం మంచిది' (సో॥ డా.॥ కృష్ణమూర్థి) ఉపన్యాసాలు, పాల్గొన్న యువత మెదడుకు మేత పెట్టి, వాళ్ళను ప్రేరేపింపజేసాయి .

మట్టితో ఆకారాలు తయారు చేయడం, ఫోటోగ్రఫీ కార్యకలాపాలు, తమ ఆలోచనలను సృజనాత్మకంగా వ్యక్తపరుస్తూ, పరిసరాలను ఒక క్రొత్త దృక్పథంతో చూసేట్లు చేసాయి. వాళ్ళ సృజనాత్మకత, కలసికట్టుదనమూ నయనానందకరంగా ఉండింది.

గ్రంథాలయ సమయం లో ప్రతి జట్టుకూ మాస్టర్ అనేక సార్లు గుర్తుచేసే ఒక పుస్తకం ఇవ్వబడింది. ఆ జట్టు వారు, అ పుస్తకాన్ని చదివి, చర్చించుకొని, తరువాతి రోజు మధ్యాహ్నం ఒక ప్రెజెంటేషన్ ఇవ్వాలని చెప్పడం జరిగింది.

పది జట్ల వారూ, తాము చదివిన పుస్తకాల సారాన్ని వైవిధ్యతతో ప్రదర్శించారు. వారిలో ఉధృతమైన కలసి పనిచేయడం, ఉత్సాహం చూడదగినవి. పాల్గొన్న వారందరూ, తమకు ఇవ్వబడ్డ అవకాశానికి కృతజ్ఞులై, ఆ అవకాశాన్ని సంపూర్తిగా వినియోగించుకోవడానికి ఆశిస్తున్నారు.

## అదల్జ్ యోగాశ్రమం, అహ్మదాబాద్

జనవరి ఆరవతేదీనాడు, అనేక సంస్థలనుండి వచ్చిన, నలభై సంవత్సరాలలోపు ఉన్న యువతకై, 'ధ్యానం ద్వారా సమతుల్య జీవనం' అన్న అంశం పై ఒక సెమినార్ నిర్వహించారు. సో॥ జిగ్నేష్ షెలాత్ నిర్వహించిన, దాదాపు రెండు గంటలపాటు నడిచిన ఈ సెమినార్, ఒక చర్చా కార్యక్రమము, సహజ మార్గ పద్ధతుల పరిచయంతో సాగింది. అద్భుతమైన





ఫలితాలు రావడంతో, ఇలాంటి పరిచయ కార్యక్రమాన్ని ప్రతి మూడు నెలలకు ఒక సారి నిర్వహించాలని కార్యనిర్వాహకులకు స్ఫూర్తిని ప్రోత్సాహాన్ని ఇచ్చింది.

## యూత్ కార్యక్రమము, అహ్మద్‌నగర్

డిసెంబర్ ముప్పైనాడు, అహ్మద్నగర్ సెంటర్‌లో, 'నిరంతర స్మరణ' అన్న అంశంపై ఒక కార్యక్రమం నిర్వహించబడింది. మాస్టర్ గారిపై ప్రేమకు నిదర్శనంగా ఒక భజన గీతమూ, ఒక పద్యము ఆలపించారు. సో॥ తపస్ కులకర్ణి, గత సమ్వత్సరం సెంటర్ లోజరిగిన




కార్యకలాపాలగురించి ప్రసంగించారు. ఆ తరువాత, మిషన్ ప్రచురణలు చదివే అలవాటు చేయడానికి, బాబూజీ మహారాజ్ గారి బోధనలను అర్థం చేసుకోవడానికి, 'వాయిస్ రియల్' (ఋతవాణి) ఆధారంగా రూపొందించిన ఒక క్విజ్ కార్యక్రమం నిర్వహించబడింది. ఒకరి గురించి ఒకరు తెలుసుకోవడానికి, సోదర భావం పెంపొందింపజేయడానికి, సోదరులను, సోదరీమణులను, పిల్లలను వేర్వేరుగా మూడు గుంపులుగా విభజించి, ఒకరితో ఒకరు తమ అభిప్రాయాలను పంచుకొనేట్లుగా ఒక కార్యక్రమం జరుపబడింది. నిరంతర స్మరణపై ఒక నాటక ప్రదర్శన అయిన తరువాత, నుతన సంవత్సరాన్ని ఆహ్వానించడానికై ఒక కేక్ కోయడంతో, కార్యక్రమం ముగిసింది.

## వడోదర (బరోడా)

ఇక్కడి యువత, నాడు వివిధ మొక్కలను ఆశ్రమంలో నాటి రిపబ్లిక్ డే సంబరాలు జరుపుకొన్నారు. మనం ప్రకృతిని గౌరవిస్తూ, ప్రేమతో పోషించినప్పుడే, నిజంగా మన ప్రియనేస్తం అవుతుంది.



## ప్రిఫెక్ట్ సెమినార్ – షాజహాన్‌పూర్

డిసెంబర్ చివరి వారంలో ముప్పైనిమిది మంది ప్రిఫెక్టులు ఇక్కడ జరిగిన సెమినార్‌లో హాజరయ్యారు. అది 'సాధన పట్ల సంపూర్ణ అవగాహన' కార్యక్రమమ్తో ఆరంభమయ్యింది. ఆ తరువాతి రోజున, పాల్గొంటున్న వారిని అయిదు జట్లుగా విభజించి, ఒక్కొక్క జట్టుకూ ఈ క్రింది చర్చాంశాలనుండి ఒక్కొక్క అంశం ఇచ్చారు.

◆ఒక సాదృశ్య ప్రతిరూపంగా ఎలా తయారు అవ్వాలి

◆కేంద్రంలో ఉన్న అనేక స్థాయిలగురించి ప్రత్యేక అవగాహన ఎలా పెంచుకోవాలి

◆మాస్టర్ తో గాఢ సంబంధం ఏర్పరుచుకోవడానికై అభ్యాసీలకు స్ఫూర్తినిచ్చి ఎలా ప్రేరేపించాలి

◆కావలసినంతమంది ఉత్సాహవంతులైన వాలంటీర్ల సమూహాన్ని ఎలా తయారు చేయాలి, వారిలో సామరస్యత, సోదర భావము ఎలా పెంపొందింపజేయాలి

◆తమ సెంటర్‌లో అధ్యాత్మిక ఉన్నతికై ఒక పురోన్ముఖ దృక్పథం తయారు చేయడం.

చర్చలు, అనుభవాలను, ఆలోచనలను పంచుకోవడం ముగిసిన తరువాత, పాల్గొన్నవారందరూ, తమ తమ సెంటర్‌లలో ఉన్న లోటుపాట్లను ఒప్పుకొని, వాటిని మార్చడానికై కృషి చేయడానికి సంసిద్ధులయ్యారు. అందరిలోనూ, తమ హృదయాలలోనూ వెలుగుతున్న ఆనందం వారి ముఖాలపై కనపడింది. బాగా నిర్వహించబడిన, సరైన రీతిలో స్వీకరింపబడిన ఈ సెమినార్, అందరిలోనూ కనువిప్పు కలిగించిందనడానికి ఇది ఒక నిదర్శనం.

## క్రొత్త నియామకాలు

### సెంటర్– ఇన్– చార్జ్

పాటియాలా, పంజాబ్ – సో॥ అనిల్ వశిష్ట్
నవ్‌సారి, ఘుజరాత్ – సో॥నితిన్ నరన్‌దాస్ హరియాణి
రాజ్‌కోట్, గుజరాత్ – సో॥ సతీష్ బల్వంత్‌రాయ్ మెహతా
వాపి, గుజరాత్ – సో॥ ప్రకాష్ దయారాం పటేల్
త్రిప్రయార్, కేరళ – సో॥ ఎస్ జయకుమార్
వారణాసి. ఉత్తర్ ప్రదేశ్ – సోదరి, మాయా సింగ్
వైజాగ్, ఆంధ్ర ప్రదేశ్ – సో॥ కొలచిన సప్తముఖులు
లక్నో, ఉత్తర్ ప్రదేశ్ – సోదరి ప్రియదర్శిని సక్సేనా

### జోన్ – ఇన్ – చార్జ్

ఒడిషా – సో॥ గంధర్వ బెహెరా
మహరాష్ట్ర–పశ్చిమం ఇంకా గోవా – డా.॥ సుభాష్ వైద్య
మహరాష్ట్ర–సెంట్రల్ – సో॥ అరుణ్ కుమార్ చౌహాన్
మహరాష్ట్ర–విదర్భ – సో॥ రాజేంద్రన్ రెత్నం
మధ్యప్రదేశ్ (పశ్చిమం) – సో॥ ప్రభాకర్ దాస్
మధ్యప్రదేశ్ (తూర్పు) – మేజర్ జనరల్ ఎ. ఎన్ ముద్రే

లక్నో, ఆశ్రమ మేనేజర్ – సో॥ ఓం ప్రకాష్ గులియా
మేనేజర్, మళంపుజ రిట్రీట్ సెంటర్ – సో॥ కె. చంద్రశేఖరన్ నాయర్

# అళ్వార్ ఆశ్రమం, రాజస్థాన్

## కాంతి కేంద్రం

“మీరు మీ అనువడికను, మాస్టర్ ప్రవర్తన లాగా మార్చుకోవడానికి ప్రయత్నించాలి. ఆయన వినయపూర్వకంగా ఉంటే, మిరు వినయంగ ఉండడం అలవర్చుకోవాలి, అప్పుడు అది నమ్రతగా అవుతుంది. మీరు మెచ్చుకొని, ఎంతగానో ప్రేమిస్తున్నామంటున్న వారిని అనుసరించి, అనుకరించడము ద్వారా మీరు మీ లక్షణాలనుమార్చుకొని మీ సౌశీల్య నిర్మాణము చెసుకోగలుగుతారు.”

పి.రాజగోపాలాచారి, 4 మే 1990, ప్రిఫెక్ట్ సెమినార్, సరిస్కా









అళ్వార్, రాజస్థాన్ పులుల సింహద్వారం, సుమ్దరమైన ఆరావళి కొండలలో ఉంది. ఈ ఊరు, డిల్లీకి 160 కిలోమీటర్లు దక్షిణాన, జైపూర్‌కు 150 కిలోమీటర్లు ఉత్తరాన ఉంది. ఈ ప్రాంతం గొప్ప ఆధ్యాత్మిక సంస్కృతి ఉన్న ప్రదేశం. సోదరులు గోకుల్ గోస్వామి 1989 లొఇక్కడికి బదిలీ అయ్యి వచ్చినప్పుడు ఈ అళ్వార్ సెంటర్ ప్రారంభమయ్యింది. ఆ తరువాత సో॥ జె. పి. దూబే, వారి పత్ని, అభ్యాసులయ్యారు. వీరి ఇంటిలోనే కొన్ని సంవత్సరాలు సత్సంగ్ జరిగింది. అక్టోబర్ 96 లొ స్। దూబే ప్రిఫెక్త్ అయ్యారు. అభ్యసుల సంఖ్య పెరగడంతో, సత్సమ్గ్గను ఒక స్కూల్‌లోకి మార్చబడింది.

ఇక్కడి ఆశ్రమం, రాజస్థాన్ రాష్ట్ర రాజ్య రహదారిపక్కన, ఒక నివాస స్థలంగా బాగా అభివృద్ధి చెందిన అంబేడ్కర్ నగర్ అనే ప్రదేశంలో ఉమ్ది. ఇది, నగరానికి తూర్పున, రైల్వేస్టేష్నకు కేవలం నాలుగు వందల మీటర్ల దురంలో, బస్ స్టాండ్‌కు ఆరు వందల మీటర్ల దూరంలో ఉంది.

మాస్టర్, సరిస్కా పాలస్ హోటల్‌లో 1990, మే మూడవ తేదీనుండి ఐదవతేదీ వరకూ జరిగిన మొదటి అంతర్జాతీయ ప్రిఫెక్ట్ సెమినార్‌లో హాజరయ్యేందుకు మొదటి సారి విచ్చేసారు. రెండవ సారి, 19 –30 అక్టోబర్ 1999 లో రాష్ట్ర స్థాయి భండారా జరిగినప్పుడు వారు వచ్చారు. ఆయన రాక వల్ల, ఈ సెంటర్ బాగా అభివృద్ధి చెందింది; ఇప్పుడు అళ్వార్‌లో దాదాపు మూడు వందలమంది క్రమం తప్పకుండా వచ్చే అభ్యాసులు ఉన్నారు.

2051 చ॥మీ॥ల స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వమ్ యు.ఐ.టి (అళ్వార్) ద్వారా 99 సంవత్సరాల లీజుపై కేటాయించింది. నవంబర్ 1, 2007 నాడు, సో॥ ఉమా శంకర్, సెక్రటరి. ఎస్.ఆర్.సి.ఎం గారి ద్వారా రిజిస్టర్ చేయబడింది.

28 జనవరి 2010 నాడు, మాస్టర్ ప్రారంభోత్సవం చేసి, వచ్చిన దాదాపు 500 మంది అభ్యాసీలతో సత్సంగ్ నిర్వహించారు. ఆ తరువాత, అనేక సందర్భాలు ఎంతో ప్రేమ, భక్తులతో, కేవలం అళ్వార్ వారికే కాకుండా, దగ్గరి సెంటర్లైన రాజ్‌గడ్, ఖైర్తాల్, కోట్‌పుత్లి, బందికుఐ, మహ్వా, ఇంకా పీళ్వా సెంటర్‌ల వారు కూడా కలసి నిర్వహిమ్చారు.

ఇప్పటివరకూ, చుట్టూ ఒక సరిహద్దు గోడ, 26’76’ సైజు మెడిటేషన్ హాల్‌గా వాడుతున్న ఒక హాల్, దానికి ప్రక్కగా మాస్టర్ గారికోసం ఒక ఆఫీస్, కిచెన్, కేర్ టేకర్ కోసం ఒక గది, టాయిలెట్లు, బాత్‌రూంలు, ఒక బోర్ వెల్, ఒక సబ్మెర్సిబల్ పంప్ ఏర్పాటు చేయబడ్డాయి. అందమైన పూల మొక్కలతో, బయటా, లోపల ఉన్న చెట్లతో, ఆశ్రమం లాన్ సుందరంగా కనిపిస్తుంది. భవిష్యత్తులో, 3500 చ. అడుగుల మెడిటేషన్ హాల్ కట్టే యోచన ఉంది.

**To download or subscribe to this newsletter, please visit http://www.sahajmarg.org/newsletter/india For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org**

© 2013 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved. “Shri Ram Chandra Mission", "Sahaj Marg", “SRCM”, “Constant Remembrance” and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.This Newsletter is intended exclusively for the members of SRCM. The views expressed in the various articles are provided by various volunteers and are not necessarily those of SRCM.